విద్యార్థులకు పది పరీక్షలు టర్నింగ్ పాయింట్

- జిల్లా కలెక్టర్ సత్యశారద

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ డా. సత్య శారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 19 (ఆంధ్రప్రభ): అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని 10వ తరగతి విద్యరులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హితవు పలికారు. బుధవారం సాయంత్రం వరంగల్ నగరంలోని ఖిలావరంగల్ ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పదిలో, పదికి పది పాయింట్లు సాధించాలని అన్నారు. మీరు 10 సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని అన్నారు. జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు. ప్రణాళిక బద్దంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ, ఇష్టపడి చదువుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలు రాసే ప్యాడ్ లను కలెక్టర్ అందించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ :పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. జిల్లా అధికారులు బుధవారం సాయంత్రం జిల్లాలోని 125 ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు.పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, ఎంఈఓ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న కమిషనర్ డాక్టర్ అశ్వినితానాజీవాకడే

కార్పొరేషన్ ,ఫిబ్రవరి 19 (ఆంధ్ర ప్రభ): స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ ఎఫైర్స్ జాయింట్ సెక్రెటరీ రూపా మిశ్రా అన్నారు. దేశవ్యాప్తంగా స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా ఎంపికైన నగరాల మేనేజింగ్ డైరెక్టర్లు,కమిషనర్లు అధికారులతో జాయింట్ సెక్రటరీ బుధవారం దృశ్య మాధ్యమం ద్వారా స్మార్ట్ సిటీ పథకం క్రింద నిధుల కేటాయింపు, వినియోగం పై ఢిల్లీ నుండి సమీక్షించారు. ఇట్టి కార్యక్రమం లో వరంగల్ నగరం నుండి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే పాల్గొని స్మార్ట్ సిటీ పథకం లో భాగం గా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు లో భాగం గా వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులనుమార్చి 2025 నాటికి పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర స్మార్ట్ సిటీ పి ఏం సి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ - వేలం ప్రకటన

యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్ ఫినా) వారు అనేకసార్లు నోటీసులు ఇచ్చిన తరువాత కూడా సంబంధిత ఖాతాదారులచే గడువు మీరిన లేదా చెల్లించుటలో విఫలమైన లేదా మార్జిన్ మీరిన ఖాతాలకు (దిగువ తెల్పిన) చెందిన బంగారు ఆభరణాల యొక్క వేలం నిర్వహించుటకు నిర్ణయించినారు. సోమవారం 03-03-2025 ఉ॥ 10.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల మధ్యన దిగువ పేర్కొన్న సంబంధిత శాఖల వద్ద వేలం నిర్వహించబడును. ఇది వేలం ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుంది.

DESAIPET: 8702953066 **FEDGL00380**005720 **KAZIPET ROAD :** 8702975519 **FEDGL00430**011509 **MAHABUBABAD:** 8719295455 **FEDGL03730**008470, 008472, 008482, 008483, 008492, 008502, 008503 **NARSAMPET:** 8718295333 **FEDGL03740**010864, 010865, 010899, 010904, 010915, 010935, 010968, 010982, 010985 **NAYEEM NAGAR**: 08702935519 **FEDGL04570**002207, 002220, 002228

ఒకవేళ ప్రదేశం లేదా తేదీలలో మార్పు ఉంటే, మా వెబ్‌సైట్ www.fedfina.com పై ప్రదర్శించబడును. పాల్గొనే బిడ్డర్లందరికీ వారిచే సమర్పించబడిన బిడ్ల యొక్క అంగీకారం లేదా తిరస్కారానికి సంబంధించి తదుపరి తెలియజేయడం జరుగుతుంది. వారి ఆభరణాలను విడుదల చేయదలచిన ఖాతాదారులు వారిచే ఆభరణములు తనఖా ఉంచిన బేస్ శాఖ వద్ద దర్శించగలరు. లేదా 01-03-2025న లేదా ఆలోపు పైన పేర్కొనబడిన నెంబర్ వద్ద సంప్రదించగలరు.

వేలం సంబంధిత శాఖల వద్ద నిర్వహించబడును. ఏ కారణాలచేతనైనా ఇవ్వబడిన గడువు తేదీన వేలం పూర్తికానియెడల దానికి సంబంధించి వేలం మా వెబ్‌సైట్‌పై వివరాలు ప్రదర్శించిన తరువాత జిల్లా స్థాయి శాఖ వద్ద తదుపరి పని రోజులలో నిర్వహించబడును. దీనికి సంబంధించి ఎటువంటి తదుపరి సమాచారం ఇవ్వబడదు.

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు
వరంగల్: 20-02-2025 సం/- అధీకృత సంతకందారు

పోలీస్ కమిషనరేట్ ఎదుట సూసైడ్ డ్రామా

- సుబేధారి పోలీసులు పట్టించుకోవడం లేదంటూ షో

- ఆత్మహత్య ప్రయత్నం చేసిన మహిళపై కేసు నమోదు

- నాడు భర్త నుంచి విడాకులు కావాలని ఒత్తిడి

- నేడు కేసు కొట్టాయాలని ప్రెషర్

వరంగల్ క్రైమ్, ఫిబ్రవరి 19 (ఆంధ్ర ప్రభ) హన్మకొండ లోని వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఎదుట బుధవారం హైడ్రామా చోటుచేసుకుంది. తన కేసును పట్టించుకోవడం లేదంటూ వివాహిత సంగీత ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించింది. ముందస్తు పథకం ప్రకారమే తన వెంట తెచ్చుకున్న కొరోసిన్ ను తనపై పోసుకొని సూసైడ్ చేసుకొనేందుకు ప్రయత్నించింది.వరంగల్ పోలీస్ కమిషనర్ ను కలసే ప్రయత్నం చేయకుండానే పోలీస్ కమీషనరేట్ ద్వారం ముందు కిరిసిన్ ను ఒంటిపై పోసుకునే ప్రయత్నం చేసింది. హన్మకొండ పబ్లిక్ గార్డెన్ జంక్షన్ కావడం, కరీంనగర్ మెయిన్ రోడ్డు పై సంగీత చేసిన ప్రయత్నాలను విధుల్లో ఉన్న పోలీసులు,జనాలు అడ్డుకున్నారు. సుబేధారి పోలీసులకు సమాచార మందించారు.సదరు మహిళ సంగీతను పోలీసులు విచారించారు. సంగీత కొంత కాలం క్రితం ముంబైకి చెందిన వ్యక్తిని పెళ్లాడింది. ఆ సమయంలో ఇరువురి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. కలతలు కాస్తా భార్యాభర్తలు విడిపోయ్యే వరకు దారితీశాయి. ఆ తర్వాత సంగీత మరో పెళ్ళి చేసుకొంది. ఆ పెళ్లి కూడా పెటాకులుగా మారింది.మొదటి భర్తపై తనకిష్టం లేకుండా అత్యాచారం కు పాల్పడట్టు అప్పట్లో కేసు పెట్టింది. ఆ కేసులో తన ఆకజ,భావలను సాక్షులుగా చూపింది. మళ్లీ ఏమైందో ఏమోగానీ మొదటి భర్తతో సహజీవనం చేస్తోంది. పాత కేసులో రాజీ పడేందుకు పోలీసులు సహకరించడం లేదంటూ సదరు మహిళ పోలీస్ కమీషనరేట్ ఎదుట షో చేసిన్నట్లు పోలీసులు గుర్తించి న్యూసెన్స్ కేసును బుక్ చేశారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకుల రావాలి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

శానిటేషన్ అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని.

కార్పొరేషన్, ఫిబ్రవరి 19 (ఆంధ్రప్రభ): స్వచ్ఛ సర్వేక్షన్-2024 లో మెరుగైన ర్యాంకు లక్ష్యంగా పని చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే శానిటేషన్ అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో ఉత్తమ ర్యాంకు సాధనే లక్ష్యంగా సానిటరీ అధికారులకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూస్వచ్ఛ సర్వేక్షన్-2024 కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 54 ఇండికేటర్స్ 166 సబ్ ఇండికేటర్స్ లను లక్ష్యాలుగా సూచించి 12500 మార్కులను కేటాయించడం జరిగిందని ఇందులో రోజు వారిగా వారం లో చేయాల్సిన కార్యక్రమాలను సూచించడం జరిగిందని సానిటరీ ఇన్స్పెక్టర్ లు ఇట్టి సమాచారం పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని వారి డివిజన్ లలో సానిటేషన్ కు చెందిన అవగాహన ర్యాలీలు తడి పొడి చెత్తను వేరు చేయడం ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాల పై అవగాహన కల్పించడం తో పాటు ఫోటోలు వీడియో లు తీసుకొని స్వచ్ఛ భారత్ పోర్టల్ లో నమోదు చేసి డాక్యుమెంటేషన్ సమర్పణలు వీలుగా అందుబాటులో ఉంచుకోవాలని అంతే కాకుండా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా తో పాటు ట్విట్టర్ ఫేస్ బుక్ ఇన్ స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సి ఏం హెచ్ ఓ ఏం హెచ్ ఓ ల సహకారం తో 66 డివిజన్ ల వ్యాప్తం గా కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి ,రవీందర్ ,ఎంహెచ్ఓ డా. రాజేష్, టి ఏం సి రమేష్, శానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు : అదనపు కలెక్టర్

పర్వతగిరి ఫిబ్రవరి 19 (ఆంధ్రప్రభ) :జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే ప్రధాన స్థానంలో ఉండే విధంగా విద్య శాఖ ద్వారా ప్రణాళికలు అమలు చేయడం జరుగుతున్నాయన జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదచే ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రంజిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి నెక్కొండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను, జిల్లా రెవెన్యూ అధికారి ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలను, జిల్లా అధికారులు జిల్లాలోని 125 ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా సందర్శించి పదవ తరగతి ప్రత్యేక క్లాసులో నిర్వహణ, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ ను, అభ్యస దీపిక బోధన పరిశీలించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రోత్సహించారు.

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్ నెం.: యు67100టిజెడ్2014 పిటిసి020363
కార్పొరేట్ కార్యాలయం : కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్‌సి కేల్కర్ మార్గ్, ఆర్.జి.ఘట్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబాయి-400028. ఇ-మెయిల్: karthi.govindasamy@omkaraarc.com,
అధీకృత అధికారి మొబైల్ నెం. : +91-9344684194/9884062068/9962333307

(అనుబంధం IV-ఎ) [రూల్ 9(1) తో చదవబడే రూల్ 8(6) నకు నిబంధన చూడండి]
స్థిరాస్తి యొక్క ఇ-వేలం అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002 యొక్క రూల్ 9 (1)తో చదవబడే రూల్ 8 (6) నకు నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("SARFAESI ACT") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు) & తనఖాదారు(లు) కు తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన / ఛార్జ్ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తి(లు) ఈడెల్‌వైజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనత చేపట్టబడినందున ఇ-వేలం ద్వారా విక్రయించుటకు ప్రతిపాదించబడినది. తదుపరి, **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** (ఓఎఆర్‌పిఎల్) (ఓంకార పిఎస్33/2020-21 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరిస్తున్న) వారు అసైనర్ కంపెనీ నుండి దిగువ ఉన్న సెక్యూరిటీతోపాటు ఈడెల్‌వైజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (అసైనర్ కంపెనీ) నుండి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది: 30.03.2021 ప్రకారం దిగువ ఖాతాల యొక్క మొత్తం చెల్లించవలసిన బాకీలను సేకరించారు. ఇందుకనుగుణంగా, ఓఎఆర్‌పిఎల్ వారు అసైనర్ కంపెనీ హోదాలో ముందడుగు వేశారు మరియు హామీ అమలుచేసే బాకీలు రాబట్టు అధికారం కలిగిఉన్నారు. ఓఎఆర్‌పిఎల్ యొక్క అధీకృత అధికారి అసైనర్ నుండి దిగువ పేర్కొనబడిన హామీగల ఆస్తి యొక్క భౌతిక స్వాధీనతను చేపట్టారు. ఓఎఆర్‌పిఎల్ యొక్క అధీకృత అధికారి ఇందుమూలముగా బాకీలు రాబట్టుట కొరకు దిగువ పేర్కొనబడిన హామీగల ఆస్తి (లు) విక్రయించాలని నిర్ణయించారు. దిగువ చూపిన సంబంధిత రుణగ్రహీత(లు) మరియు సహ రుణగ్రహీత (లు) నుండి హామీగల రుణదాతగా ఓఎఆర్‌పిఎల్ కు బాకీ ఉన్న సంబంధిత కాలంలో దిగువ చూపిన మొత్తం రాబట్టుట కొరకు **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏమి ఉంటే అలాగే"** మరియు **"ఏలాంటి రుణబాధ్యత లేకుండా పద్ధతి"** న, SARFAESI ACT యొక్క సెక్షన్ 13(2) మరియు 4 యొక్క నిబంధనల క్రింద హక్కులు మరియు అధికారాలు ఉపయోగించుకుంటూ ఆస్తి (లు) విక్రయిస్తున్నారు. రుణగ్రహీత (లు) /గ్యారంటార్లు/తనఖాదారులు, సెక్యూరిటీలు, యజమాని, చెల్లించవలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు తేది, స్వాధీనతా తేది, రిజర్వు ధర, బిడ్ పెంపుదల మొత్తం, బయానా సొమ్ము ధరావతు, ఇఎండి, తనిఖీ తేదీ & సమయం యొక్క వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

రుణగ్రహీత(లు)/గ్యారంటారు(లు)/తనఖాదారు(లు) యొక్క పేరు	శ్రీ పాలిక కిషోర్ & శ్రీమతి పాలిక మమత

హామీగల ఆస్తి వివరాలు: సేల్ డీడ్ నెం. 2952/2017, తేది: 28-07-2017, ఎస్ఆర్ఓ వరంగల్ (రూరల్) : జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ - రూరల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పొడిగించిన లిమిట్స్‌లో వరంగల్ సిటీ మరియు రూరల్ జిల్లా, గీసుగొండ మండలం, ధర్మారం గ్రామం వద్ద 168.69 చ.మీ.ల కు సమానమైన 201.77 చ.గ.ల విస్తీర్ణంతో ఇం.నెం. 9-59 (పాత) దీని కరస్పాండింగ్ జిడబ్ల్యుఎంసి హెచ్ నెం. 36-9-59(పాత), 36-9-103(కొత్త) కలిగి ఉన్న భూమి యావత్తు. మరియు **సరిహద్దులు: తూర్పు:** 18 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 18 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** జి పున్నంచందర్ యొక్క ఇల్లు, **దక్షిణం:** గంగుల విజయ యొక్క ఇం.నెం. 36-9-105.

ఆస్తి యజమాని	శ్రీ పాలిక కిషోర్

డిమాండ్ నోటీసు తేది: 16-10-2018	భౌతిక స్వాధీనతా తేది: 20-03-2019	రిజర్వు ధర రూ.10,50,000/- (పది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	ఇఎండి రూ.1,05,000/- (ఒక లక్షా ఐదు వేల రూపాయలు మాత్రమే)	బిడ్ పెంపుదల మొత్తం: రూ.5,000/- (ఐదు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి తనిఖీ తేదీ & సమయం: అధీకృత అధికారి నుండి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో, హెడ్డింగ్‌లో పేర్కొనబడిన విధంగా మొబైల్ నెం.లు

17-02-2025 నాటికి చెల్లించవలసిన బకాయిలు: రూ.30,64,322/- (ముప్పై లక్షల అరవై నాలుగు వేల మూడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)

ఖాతా నెం. 344905001015, లబ్ధిదారు పేరు: ఓంకార పిఎస్ 33/2020-21 ట్రస్ట్.

బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్, శాఖ: బికెసి ముంబై, ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఐసిఐసి0003449

ఇ-వేలం తేదీ & సమయం
26 మార్చి 2025న ఉ॥11.00 గం.లు మరియు మ॥12.00 గం.ల మధ్య

ఇఎండి రుజువు / కెవైసి డాక్యుమెంట్ / పాల్గొనుటకు బిడ్ లెటర్ సమర్పించుటకు చివరి తేదీ మరియు సమయం:
24 మార్చి, 2025న సా॥04.00 గం.ల లోపు

వేలం యొక్క నియమ నిబంధనలు: వేలం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి హామీగల రుణదాత (ఓఎఆర్‌పిఎల్) యొక్క వెబ్‌సైట్ అనగా http://omkaraarc.com/auction.php లేదా సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ అనగా https://www.bankeauctions.com లో ఇవ్వబడిన లింక్‌ను దయచేసి చూడండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) తో చదవబడే రూల్ 8(6) క్రింద అమ్మకం కొరకు చట్టబద్ధమైన ప్రకటన. అమ్మకం ముగింపుకు ముందు ఏ సమయంలోనైనా అన్ని ఛార్జీలు మరియు ఖర్చులు మరియు **18-02-2025** నుండి తదుపరి వడ్డీతో పాటు పైన పేర్కొనబడిన విధంగా చెల్లించవలసిన బాకీలు చెల్లించుట ద్వారా, ఒకవేళ వారు కోరుకుంటే ఆస్తులు విడిపించుకొను సలహాతో పైన పేర్కొనబడిన తేదీ మరియు సమయమున ఇ-వేలం ద్వారా వేలం/అమ్మకం నిర్వహించుటకు వారికి తెలియజేస్తూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) తో చదవబడే రూల్ 8(6) క్రింద పై రుణ ఖాతా యొక్క రుణగ్రహీత (లు) కు **30 (ముప్పై) రోజులకు** తగ్గకుండా తప్పనిసరి నోటీసుగా కూడా ఇట్టి నోటీసు ఉండగలదు. ఒకవేళ చెల్లించడంలో విఫలమైతే, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 8(5) క్రింద పేర్కొనబడిన విధంగా ఆస్తి/లు లను విక్రయించుట అధీకృత అధికారి / హామీగల రుణదాత యొక్క విచక్షణ మేరకు ఉండగలదు.

తేది : 20.02.2025 **(కార్తీ గోవిందస్వామి, అధీకృత అధికారి, మొబైల్ నెం. 9344684194,**
ప్రదేశం : చెన్నై **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్,(ఓంకార పిఎస్ 33/2020-21 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నది)**